

5

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థికి ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హులు...!


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 182 గురువారం 9 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడి  మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి**



స్టాక్‌హోం **అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి లభించింది. మెటల్–ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎం యాఘీలకు ఈ పురస్కారాన్ని అందించనున్నట్టు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది.

మిగతా 2లో.

### నేడు సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన...

## మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రయాణం

**గురువారం నాడు పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటన**

**ఉప్పాడ మత్స్యకారులతో భేటీ, వారి సమస్యలు తెలుసుకోనున్న పవన్**

**సముద్ర కాలుష్యంపై స్వయంగా పరిశీలనకు పడవ ప్రయాణం**

**మత్స్యకారులను ఉద్దేశించి ఉప్పాడలో ప్రసంగం**

**నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



పిఠాపురర్ **అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనకు సిద్ధమయ్యారు. గురువారం (అక్టోబర్ 9) ఆయన పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించి,


మిగతా 2లో.

# వీడని ఉత్కంఠ

## స్థానిక ఎన్నికలపై స్టే ఇవ్వని హైకోర్టు

**పిటిషనర్లు, ప్రభుత్వ లాయర్ల మధ్యవాడీవేడిగా వాదనలు**

**కేసులో 30 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు**




హైదరాబాద**అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డితో పాటు మరికొందరు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.
30 ఇంప్లీడ్ పిటీషన్లు



## స్వదేశీ మంత్రాన్ని స్వీకరించండి

### దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ

- నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు
- దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం
- మహారాష్ట్రలో అఘాడీ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసిందని ఆరోపణ

2లో.

## రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం

**రైతుల ఆత్మహత్యలకు సీఎం రేవంత్‌రెడ్డిదే పూర్తి బాధ్యత : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



### బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

# ఆరుగురు దుర్మరణం

**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**



కోనసీమ, **అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మిగతా 2లో.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

**అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ**



**హైదరాబాద్ అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ను ఆ పార్టీ హైకమాండ్ బుధవారం సాయంత్రం ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోదం మేరకు అభ్యర్థిని ఖరారు చేసినట్టు తెలిపారు.

## రెండు దగ్గు మందులపై నిషేధం

**ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



# నేడు నోటిఫికేషన్

**స్థానిక ఎన్నికలకుహైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు**

**అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు**




హైదరాబాద్,**అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల

మిగతా 2లో.

## నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

**భారీగా ఏర్పాటు చేస్తున్న వైకాపా శ్రేణులు**



విశాఖపట్నం,**అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
మాజీ సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది.. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించనున్నారు. తాజాగా జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు.. బుధవారం ఉదయం 9.20 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు. 9.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు..

మిగతా 2లో.

# రెండు దగ్గుమందులపై నిషేధం

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

# రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం

## రైతుల ఆత్మహత్యలకు సీఎం రేవంత్‌రెడ్డిదే పూర్తి బాధ్యత

## : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్నపేటలో మొగిలి లక్ష్మణ్(45), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం పీక్లా తండాలో గులోత్ భాస్కర్(40), హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నాలికె అనిల్(29) మరణాలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన తెచ్చిన%ొ% సాగునీటి సంక్షోభం, పెట్టుబడి సాయం లేకపోవడం, పంట నష్టానికి పరిహారం అందకపోవడం వంటి కారణాల వల్లే అన్నదాతలు తమ నిండు ప్రాణాలు తీసుకున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేండ్ల ప్రస్థానంలో రైతుల ఆత్మహత్యలు 96 శాతం తగ్గాయని ఇటీవలే ఎన్‌సీఆర్‌బీ నివేదిక తేల్చిచెప్పిందని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ పాలన రాగానే రైతులు ఆత్మ హత్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. రైతులు మనోధైర్యం కోల్పోవద్దని వారికి విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

**అమరావతి,అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను (వైస్ ఛాన్సలర్‌లను) నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలక యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించడంతో పాలన, విద్యా కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం, గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి వెంకటసత్యనారాయణరాజు సమంతపుడిని, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తాతా నర్సింగరావును వీసీలుగా నియమించారు. అదేవిధంగా, కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి బి. జయరామిరెడ్డి, విజయనగరంలోని జేఎన్‌టీయూకు వి. వెంకటసుబ్బారావు, కడప యోగి వేమన విశ్వవిద్యాలయానికి రాజశేఖర్ బెల్లంకొండను వీసీలుగా నియమిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ఈ కీలక విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన వీసీలు తమ అనుభవంతో ఆయా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి దోహదపడతారని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నియామకాలతో వర్సిటీల పాలన, విద్యా కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు.

# నేడు నోటిఫికేషన్

(మొదటి పేజి తరువాయి)

నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

# స్వదేశీ మంత్రాన్ని స్వీకరించండి

## దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ

**ముంబైఅక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.

"ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి" అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని



ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు.

అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్-3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్-టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్ 'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

# నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

(మొదటి పేజి తరువాయి)

10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 11.30 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరుతారు.. 2 గంటలకు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం చేరుకుంటారు.. అక్కడ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలిస్తారు.. మధ్యాహ్నం 2.45 తిరిగి అక్కడ నుంచి బయలుదేరుతారు.. 04.15 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 04.45 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 6 గంటలకు బెంగుళూరుకు చేరుకుంటారు.. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన అనుమతి లభించింది. రూట్ మార్చి..18 కండీషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు. పోలీసులు ప్రతిపాదించిన మార్గంలోనే జగన్ పర్యటన నిర్వహించేందుకు వైసీపీ నాయకత్వం అంగీకరించింది. ఈ అంశంపై మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్మోహన్ రెడ్డి కలవకుండా చూసేందుకు పోలీసులు రూట్ మార్చారు. భద్రత, టూర్ ఏర్పాట్లపై పోలీసులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశాం. ఎయిర్ పోర్టు నుంచి మేం ప్రతిపాదించిన మార్గం కాకుండా ప్రత్యామ్నాయం మార్గంలో అనుమతి ఇస్తున్నట్టు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన పర్మిషన్ ఎలా రావాలో.. ఎప్పుడు రావాలో మిమ్మల్ని మేం అడగలేదు. పోలీసులు తాజాగా ఇచ్చిన రూట్ మ్యాప్ ఆధారంగానే పర్యటన కొనసాగుతుంది.. స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు, నిర్వాసితులు మార్గ మధ్యలో జగన్మోహన్ రెడ్డిని కలవచ్చు.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, బల్క్ డ్రగ్ పార్క్ సహా అన్ని సమస్యలపైన మా స్టాండ్ క్లియర్ గా ఉందని పేర్కొన్నారు.

# రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

(మొదటి పేజి తరువాయి)

వీరు కొత్తరకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేసినట్టు తెలిపింది. గతేడాది కూడా ముగ్గురికి ఈ అవార్డు దక్కింది. ప్రోటీన్లపై విశేష పరిశోధనలు చేసిన డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్‌లు ఈ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901-2024 మధ్యకాలంలో 116 సార్లు రసాయన శాస్త్రంలో నోబెల్‌ను ప్రకటించగా ఇప్పటివరకు 195 మంది దీనిని అందుకున్నారు.వీరిలో జాన్ బీ గూడ్‌ఎనఫ్ 97 ఏండ్ల వయసులో కెమిస్ట్రీలో పురస్కారం అందుకున్న వృద్ధుడిగా నిలువగా.. ఫ్రెడెరిక్ జొలియట్ 35ఏండ్ల వయసులో నోబెల్ అందుకున్న అతిపిన్న వయస్కుడిగా నిలిచారు. ఇక ఫ్రెడరిక్ సాంగెర్, బ్యారీ షార్ప్‌లెస్‌లు రసాయన శాస్త్రంలో రెండుసార్లు నోబెల్ అందుకోవడం విశేషం. మరోవైపు సోమవారం (ఈనెల 6న) మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13 వరకు కొనసాగనుంది. తొలుత వైద్యశాస్త్రంలో, మంగళవారం భౌతికశాస్త్రంలో విజేతలను ప్రకటించారు. బుధవారం రసాయనశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లు వెల్లడించారు. గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటించనున్నారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను అందజేస్తారు.

## నేడు సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన...

# మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రయాణం

(మొదటి పేజి తరువాయి)

పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా, సముద్ర జలాలు కలుషితమవుతున్నాయని వారు చేస్తున్న ఫిర్యాదులను స్వయంగా పరిశీలించేందుకు ఆయన సముద్రంలోకి వెళ్లనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.వివరాల్లోకి వెళితే, ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు చాలా కాలంగా సముద్ర కాలుష్యం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని నిర్ణయించుకున్న పవన్ కల్యాణ్, అధికారులతో కలిసి పడవలో సముద్రంలో ప్రయాణించి కాలుష్య ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఈ పర్యటన ద్వారా మత్స్యకారుల వాదనల్లోని వాస్తవాలను గ్రహించి, తగిన చర్యలు చేపట్టాలని ఆయన భావిస్తున్నారు.సముద్ర పర్యటన అనంతరం, పవన్ కల్యాణ్ ఉప్పాడలో మత్స్యకారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వారి సమస్యలను విని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. ఇదే పర్యటనలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కూడా చేయనున్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

(మొదటి పేజి తరువాయి)

మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటు న్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై స్టే ఇవ్వని హైకోర్టు

బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తమ వాదనలు కూడా వినాలంటూ కాంగ్రెస్, సీపీఐ సహా మరి కొందరు బీసీ నాయకులు 30 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మోహియుద్దీన్ డివిజన్ బెంచ్ బుధవారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. తొలుత పలువురు లాయర్లు ఒకేసారి వాదనలకు సిద్ధమవడంతో హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బీసీ రిజర్వేషన్లు సీరియస్ అంశమనీ, తమ సహనాన్ని పరీక్షించొద్దని హితవు చెప్పింది.

తర్వాత పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు కే వివేక్‌రెడ్డి, బీ మయూర్‌రెడ్డి, జె ప్రభాకర్ తదితరులు వాదనలు ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్నారు. బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంపు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్ట వ్యతిరేకమన్నారు. అశాస్త్రీయ గణాంకాలతో 50 శాతం దాటిన రిజర్వేషన్ల నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీం కోర్టు మూడు వేర్వేరు కీలక కేసుల్లో వెలువరించిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టం కూడా చేసిందన్నారు. దీనిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేయడంతో ఈ వివాదం వచ్చిందన్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లోని ఎస్టీలకు మేలు జరిగేలా రిజర్వేషన్లు 50 శాతానికి పెంచొచ్చని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఈ మేరకు కృష్ణమూర్తి అండ్ అదర్స్ వర్సెస్ ఇండియా కేసులో తీర్పు చెప్పిందన్నారు. మరాఠా రిజర్వేషన్ల అంశంలోనూ 50 శాతం దాటిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు కొట్టేసిందన్నారు. రాష్ట్రంలో ఎస్టీలు మాత్రమే ఉన్న ప్రాంతాలు లేవనీ, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం రాష్ట్రంలో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు వల్ల మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి పెరుగుతాయనీ, ఇది రాజ్యాంగ వ్యతిరేకమని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు చెప్పారు.

# బీజేపీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా పాల నాగ సురేందర్ రెడ్డి...



**సత్తుపల్లి/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** నూతనంగా ఏర్పాటు అయిన ఖమ్మం జిల్లా భాజపా జిల్లా కమిటీ లో వేం సుర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పాల నాగ సురేందర్ రెడ్డి జిల్లాకార్యదర్శి గా చోటు దక్కింది. ఈ సందర్భంగా పాల నాగ సురేందర్ రెడ్డి మాట్లాడుతూనాపై నమ్మకంతోనాకు బీజేపీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా భాద్యత ఇచ్చిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, జాతీయ నాయకులు కర్నాటక ,తమిళనాడు రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మరియు ఖమ్మం జిల్లా జాతీయ,రాష్ట్ర , జిల్లా నాయకులందరికీ మరియు నా పై విశ్వాసం తో అవకాశం కల్పించిన పెద్దలందరికీ, మరియు నాపై విశ్వాసం ఉంచిన నా కార్యకర్తలకు పేరు,పేరు నా ధన్యవాదాలు ,కృతజ్ఞతలు తెలియజేస్తూ మీరు కల్పించిన ఈ బాధ్యతను అత్యంత సంయమనంతో, క్రమశిక్షణతో, పక్షపాత ధోరణి లేకుండా,కష్టపడి పనిచేస్తానని పార్టీ అభివృద్ధి కి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలియజేస్తున్నాను అన్నారు.భారత్ మాతా కీ జై. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి గా నియమితులైన పాల నాగ సురేందర్ రెడ్డి నీ పలువురు ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, బీజేపీ నేతలు అభినందనలు తెలియజేశారు.

## బీజేపీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా సుదర్శన్ మిశ్రా..



**సత్తుపల్లి/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** నూతనంగా ఏర్పాటు అయిన ఖమ్మం జిల్లా భాజపా జిల్లా కమిటీ లో సత్తుపల్లి నివసిస్తున్న సుదర్శన్ మిశ్రా కి జిల్లా ఉపాధ్యక్షులుగా చోటు దక్కింది. ఈ సందర్భంగా సుదర్శన్ మిశ్రా మాట్లాడుతూనాపై నమ్మకంతోనాకు బీజేపీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా భాద్యత ఇచ్చిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, జాతీయ నాయకులు కర్నాటక ,తమిళనాడు రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మరియు ఖమ్మం జిల్లా జాతీయ,రాష్ట్ర , జిల్లా నాయకులందరికీ మరియు నా పై విశ్వాసం తో అవకాశం కల్పించిన పెద్దలందరికీ, మరియు నాపై విశ్వాసం ఉంచిన నా కార్యకర్తలకు పేరు,పేరు నా ధన్యవాదాలు ,కృతజ్ఞతలు తెలియజేస్తూ మీరు కల్పించిన ఈ బాధ్యతను అత్యంత సంయమనంతో, క్రమశిక్షణతో, పక్షపాత ధోరణి లేకుండా,కష్టపడి పనిచేస్తానని పార్టీ అభివృద్ధి కి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలియజేస్తున్నాను ..భారత్ మాతా కీ జై. ఖమ్మం జిల్లా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సుదర్శన్ మిశ్రా నీ పలువురు ప్రముఖులు, కార్యకర్తలు, పార్టీ నేతలు అభినందనలు తెలియజేశారు.

## రామాలయ అభివృద్ధికి నగదు అందజేత



**గణపురం/అక్టోబర్8 (జర్నలిస్ట్ వార్త):** ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా పరకాల వాస్తవ్యులు పోరండ్ల మంజులత రఘుపతి దంపతులు సీనియర్ లైఫ్ ఇన్స్పెక్టర్ గారు 5016 రూ ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ గారికి రూ నగదుగా ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున గౌడు ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాలభద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం



**రాయపర్తి/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తాత్కాలిక స్కావెంజర్ గా విధులు నిర్వహించిన కందికట్ల కిష్టయ్య అనారోగ్యంతో మరణించాడు.విషయం తెలుసుకున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ విఠోబా,ఉపాద్యాయులు అనురాధ,బాబురావు,రమేష్,కే రమేష్,రాజేశ్వరి, రజిత,ఉమారాణి,జ్యోతి, రమాదేవి, అరవింద్ కుమార్,శ్రీనాథ్,రాజు,పూర్ణచందర్ రావు,సర్వేశ్వర్,కుమార్,నరేష్ కుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీని వీడిన అవిరె నారాయణ.



**బయ్యారం/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని అల్లిగూడెం గ్రామపంచాయతీకి చెందిన అవిరె నారాయణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని వీడుతున్నట్లు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నా 14 సంవత్సరాల వయస్సు నుండి న్యూ డెమోక్రసీ పార్టీలో నాలుగు దశాబ్దాల కాలం అనేక విభాగాలలో పనిచేసినట్లు తెలిపారు.న్యూడెమోక్రసీ పార్టీ చంద్ర పుల్లారెడ్డి,గడ్డం వెంకటరామయ్య, అశోక్ అజ్ఞాత దళం సమయంలో పార్టీ కొరియర్ పని చేసి కేసులపాలయ్యామని గుర్తు చేశారు. న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సిద్ధాంతాలను గాలికి వదిలడం వల్ల పార్టీ ముక్క చెక్కలై ప్రజాఆధరణ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ పార్టీలో చేరకుండా, స్వచ్ఛందంగా జీవితం గడపాలని నిర్ణయం తీసుకున్నట్టు మీడియాకు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..



**తల్లాడ/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పట్టణానికి చెందిన రాయల గోవిందరావు, మాధవి దంపతుల కుమార్తె మౌనికకు హైదరాబాదుకు చెందిన అమర్ నాథ్ తో నిశ్చయ తాంబూలాలు వేడుక బుధవారం తల్లాడ పట్టణంలోని స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, దీవెల వెంకటేశ్వరావు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మల్యాల సంతోష్ బౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్ కుమారుడు మల్యాల సంతోష్ మంగళవారం మృతి చెందగా బుధవారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వారి నివాసానికి వెళ్లి సంతోష్ బౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు.ఈ సందర్భంగా వారి వెంట వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రాజు, మార్కెట్ సూపర్ వైజర్ భూక్య వెంకన్న, మార్కెట్ సిబంది పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండల పరిధి లోని నల్లబెల్లి గ్రామానికి చెందిన ఇల్లంద మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్ కుమారుడు మల్యాల సంతోష్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగాబుధవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే వెంట ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు, జక్కి గోపాల్, బిర్రు సురేందర్, మరుపట్ల సాయి తో పాటు మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**-అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్**



**గణపురం/అక్టోబర్8 (జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై న్యాయస్థానంలోనే దాడి చేయడంపై తీవ్రంగా ఖండించారు న్యాయ వ్యవస్థ స్వాతంత్రత ప్రజాస్వామ్య విలువలపై దేశ న్యాయ సంస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న వారిపై దాడి చేసి భయపెట్టే నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవడం లేదు ఇది దేశ చరిత్రలో చీకటి రోజు ఇలాంటి భారత న్యాయ వ్యవస్థ రాజ్యాంగం పై జరిగిన దాడిగా ఖండించారు. దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ తిక్క రవి ఇంజపెల్లి రవికుమార్ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ దూడపాక పున్నం మూల రఘు పెండేలా తిరుపతి సామర్ల సంపత్ ఆలూరు వీరస్వామి చిట్యాల భద్రయ్య ఎన్నేళ్ల సతీష్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికల విధులను నిర్వహించాలి....

**జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్**

**ఖమ్మం బ్యూరో/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు. జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ బుధవారం డి.పి.ఆర్.సి. భవనంలో జోనల్ అధికారులు, అకౌంటింగ్ బృందాలు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టీ., వీ.ఎస్.టి , వీ.వీ.ఎస్. బృందాలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సహకార , ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ మాట్లాడుతూలి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేర ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు




బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీనీ గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్




చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, నిఘా బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన.**

**లక్నెపల్లి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**నర్సంపేట/అక్టోబర్8 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను,



జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించచుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు.నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# ఉండవల్లి తన నివాసంలో ఖమ్మం టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ





**ఖమ్మంబ్యూరో/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం నగరం తెలంగాణ తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పార్టీ పరిస్థితులు, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో టీడీపీ స్థితిగతులు, నాయకుల సమన్వయం, కేడర్ చైతన్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు, జిల్లాలో పార్టీని మరింత బలపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రతి గ్రామంలో టీడీపీ పతాకం ఎగరాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, విజయాలు మరింత బలంగా ప్రతిధ్వనించేలాగా కృషి చేయాలని ఖమ్మం బాధ్యులు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు తో అన్నారు, అనంతరం పార్టీ పునరుజ్జీవనానికి కొత్త వ్యూహాలతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు, ఈ సమావేశంలో చంద్రబాబు ఖమ్మం జిల్లా నాయకుడు వనమా వాసును ప్రత్యేకంగా అభినందించారు. ఖమ్మం జిల్లాలో టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపుతున్న వాసు కృషిని సీఎం ప్రశంసించారు, ఖమ్మం రాజకీయాల్లో టీడీపీకి తిరిగి ఊపునివ్వడానికి వాసు చూపుతున్న కృషి గమనించదగ్గదని తెలిపారు, పార్టీ కోసం వాసు చేస్తున్న కృషి కొనసాగించాలని సూచించారు. వాసు చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక స్థాయిలో జరుగుతున్న మార్పులను జిల్లా నేతలు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి కేడర్ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు, వాసును తనతో నిరంతరం టచ్‌లో ఉండాలని పార్టీ కార్యక్రమాలపై నేరుగా సమాచారం పంచాలని సూచించారు ఈ భేటీ టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, ఖమ్మం జిల్లాలో టీడీపీకి ఇది కొత్త ఊపునిచ్చే పరిణామంగా నేతలు భావిస్తున్నారు, చంద్రబాబు సూచనలతో ఖమ్మం జిల్లాలో పార్టీకి నూతన జోష్ వచ్చిందని టీడీపీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## నిరంతర సీసీ కెమెరాలతో స్ట్రాంగ్ రూమ్ వద్ద పర్యవేక్షణ

**ఖమ్మం బ్యూరో/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలోని ఖమ్మం రూరల్, మధిర, తల్లాడ స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్నికల నియామవళి అనుసరించిస్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు, పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల, మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తల్లాడ మండలం రెడ్డిగూడెం లోని జ్యోతి జూనియర్ కాలేజ్ లలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబందించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు కలెక్టర్ సూచించారు.మొదటి విడతలో నిర్వహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ హాల్స్,




స్ట్రాంగ్ రూమ్స్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు, రిసెప్షన్ కౌంటర్స్ నిర్వాహణ, కౌంటింగ్ హాల్ లోపల జాలీతో పెన్సింగ్, ఎలక్షన్ సిబ్బందికి, మంచినీటి, భోజన వసతులు, బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే బస్సుల ట్రాఫిక్ నియంత్రణ, స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు పకడ్బందీగా నియమించాలని, పోలీసు కంట్రోల్ ద్వారా నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ, మీడియా సెంటర్, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా వసతులు సమకూర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బోనకల్, మధిర, ఎర్రుపాలెం మూడు మండలాలు, సత్తుపల్లి మధర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాల నందు పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మూడు మండలాలు, రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల నందు ఏన్కూర్, తల్లాడ, కల్లూరు మూడు మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కల్లూర్ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు కరుణాకర్ రెడ్డి, రాంప్రసాద్, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న రాంజీ నాయక్ కి సన్మానం.

## -నూతన వ్యవసాయ శాఖ అధికారిగా రాజు బాధ్యతలు

**బయ్యారం/అక్టోబర్ 8( జర్నలిస్ట్ వార్త):** గత ఏడు సంవత్సరాలుగా బయ్యారం మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేసిన బానోత్ రాంజీ నాయక్ మహబూబాబాద్ ఏడిఏ కార్యాలయానికి బదిలీపై వెళుతున్నట్లు ఏడిఏ శ్రీనివాసరావు తెలిపారు.వారి స్థానంలో కే.రాజు నూతన మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపడుతున్న తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కొతపేట – గంధంపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ శ్రీనివాస్ సమక్షంలో మండల పెర్టిలైజర్– పెస్టిసైడ్స్ డీలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న ఏఓ రాంజీ నాయక్ కు వీడ్కోలు పలుకుతూ,నూతన వ్యవసాయ శాఖ అధికారి రాజు కి స్వాగతం పలుకుతూ పూల భోకేలు ఇచ్చి శాలువాతో ఘనంగా వారిని



సత్కరించారు. ఈసందర్బంగా డీలర్లు మాట్లాడుతు రాంజీ నాయక్ చిన్న సన్నగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తూ ప్రజల ఆధారాభిమానాలు పొందారని అలాగే నూతన వ్యవసాయ శాఖ అధికారి రాజు కూడా అందరికీ సహకరిస్తూ పని చేయాలని కోరుకున్నారు.రైతు సోదరులందరూ పంట నమోదు విధిగా చేయించుకోవాలనీ,పత్తి,వడ్లు కొనుగోలు సమయాల్లో పంట నమోదు వివరాల ఆధారంగానే అమ్మకాలు కొనగోలు చేయబడతాయి.రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఇఓలు ఫయాజ్,నాగరాజు, తేజస్వీనీ, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ రాజేష్, సిబ్బంది సురేష్, సతీష్, ముధాకర్ ఫెర్టిలైజర్ మండల అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,డీలర్లు కళింగ రెడ్డి, శేఖర్, కార్షక్ క్రాంతి,రంజాన్, ఇస్మాయిల్, మీరా,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్8 ( జర్నలిస్ట్ వార్త ) :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ అన్నారు.మండ లంలోని మీదికొండ గ్రామంలో గల రెండవ అంగన్వాడి సెంటర్లో బుదవారం అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ అధ్యక్షతన పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపరిసరాలను పరిశు భ్రంగా ఉంచు కోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని, సమతులఆహారంతో సంపూర్ణ ఆరోగ్యసమసమా జం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు జరగ నున్న పోషణ మహోత్సవాల్లో అంగన్వాడీటీచర్లు ప్రతి ఇంటిని




సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్ష ణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వలన దోమలు, ఈగలు పెరిగి అనేక రకాల వ్యాధులు వస్తా యని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కునేలా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నా రు.పిల్లలకు సక్రమంగా పోషకాహారంఅందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందని అన్నారు. పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, గ్రామ నాయకులు నాగరబోయిన యాదగిరి, చిలువేరు మధు, దండిగా నరేందర్, నాగరబోయిన మహేష్, కాసాని వెంకటయ్య, శివ, శాగ వెంకటయ్య, చిలువేరు చంద్రయ్య, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు రజిత, పుష్పలత,గ్రామ పెద్దలు,గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు అవగాహన సదస్సు

**నర్సంపేట/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):** పోషణ మాసం సందర్భంగా నర్సంపేట -3 అంగన్వాడి కేంద్రంలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు సీడీపీవో మధురిమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఈ చట్టం ద్వారా ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది అని తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డల ఆరోగ్య అవసరాలను తీర్చడంతోపాటు, సామాజిక చైతన్యం కూడా చాలా అవసరమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో నర్సంపేట సెక్టార్ సూపర్ వైజర్ స్.రమ, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి,స్థానిక అంగన్వాడీ టీచర్ బి. శిరీష,అనిల్ కుమార్, సారయ్య, రాజేష్, శివ, సరోజన, నవ్య, శివాణి, శ్రావణి, రవళి, సుష్మ, ఫర్జానా, రజిని, వనిత,అంగన్వాడీ టీచర్స్ రమ, పద్మ,వాణి, సరస్వతి ఆయా చంద్రకళ,గర్భిణీ, బాలింత స్త్రీలు, తల్లులు, కిషోరబాలికలు పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి


## నిరసన వ్యక్తం చేసిన ప్రజాసంఘాలు




**నర్సంపేట అక్టోబర్ 8 ( జర్నలిస్ట్ వార్త):** సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ హవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ రాజకీయ వామపక్ష విప్లవ ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ నర్సంపేటలో ప్రజాఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర నేత పంజాల రమేష్ సిపిఎం జిల్లా నేత కోరబోయిన కుమారస్వామి న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత ఎం శ్రీనివాస్ ఎం ఆర్ పి ఎస్ జాతీయనేత కే.ప్రణయధీప్ కాంగ్రెస్ నేత గద్దవెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ జస్టిస్ పై బూట్ తో దాడి చేసిన న్యాయవాది రాకేష్నూ కటినంగా శిక్షించాలని ఈ దాడి భారత ప్రజాస్వామ్యం న్యాయవ్యవస్థ రాజ్యాంగం పై జరిగిన దాడిగా పెర్కొన్నారు ఈ దాడి మతోన్మాదులు దుష్ట పన్నాగం లో భాగంగా జరిగింది అని మతతత్వ ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని అన్నారు. ఈ సంఘటన దేశప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఒక దళిత బిడ్డ అత్యున్నత న్యాయస్థానం కు ఎదగడాన్ని జీర్ణించుకోలేక ఉన్మాద దాడులకు పూనుకుంటున్నారని ఈ దాడులు ప్రభుత్వం అడ్డుకొని నివారించక పోతే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకొనే పరిస్థితికి నెట్టపడతారని ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వాలు బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎలకంటి రాజేందర్ తిరుపతి బాలకృష్ణ వీరస్వామి కృష్ణా వెంకటస్వామి ప్రదీప్ కుమార్ సారంగపాణి పూలక్క మల్లయ్య రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధితో బాలుడు మృతి

**బయ్యారం/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలంలోని జగ్గు తండా గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గోగుల అజయ్(15) డెంగ్యూ జ్వరంతో బాధపడుతు బుధవారం మృతి చెందాడు.మృతుని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 28వ తారీకు తీవ్ర జ్వరంతో బాధపడుతున్న కొడుకుని తీసుకొని మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లారు.ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా డెంగ్యూ ఫీవర్ గా వైద్యులు నిర్ధారించారు.ఆసుపత్రిలో డాక్టర్ ఎంజీఎం కు రిఫర్ చేశారు.అక్కడ వారం రోజులపాటు చికిత్స పొందుతున్న క్రమంలో రక్తకణాలు తగ్గడంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు.



-అజయ్ మృతి చాలా బాధాకరం అని బాలుడు చదివే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేంద్ర చారి విచారం వ్యక్తం చేశారు.పదవ తరగతి చదువుతున్న అజయ్ చదువుల్లో,ఆటల్లో చురుకుగా పాల్గొనే వాడని ఒక్కసారి విన్న పాఠాన్ని మర్చిపోయే వాడు కాదని, అతని మరణ వార్త చాలా బాధాకరంగా ఉందని అన్నారు. అజయ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. స్కూల్లో రెండు నిమిషాల పాటు విద్యార్థులు,ఉపాధ్యాయులు మౌనం పాటించారు.

# పట్టణ కేంద్రంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు ముమ్మర తనిఖీలు



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్8 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ టౌన్ ఏఈ పి శంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ విజిలెన్స్ అధికా రులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో టౌన్ ఏఈ పి శంకర్ సమక్షంలో విద్యుత్ చౌర్యం,పేరుక పోయిన విద్యుత్ మొండి బకాయిలు తదితర అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి విద్యుత్ బకాయిలు వసూలు చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఏఈ శంకర్ మాట్లాడు తూ ప్రజలు విద్యుత్ బకాయిలు చెల్లించి అధికారుల కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి,లైన్మెన్ లు వాసం శ్రీధర్, అన్వర్ పాష, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం**

**వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి**




**హనుమకొండ/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):**సుప్రీం కోర్ట్ సి.జె.ఐ బిఆర్ గవాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు.బుధవారంహనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సిజెఐ బిఆర్ గవాయ్ దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఉండటం సహించలేక లాయర్ రాకేష్ కిషోర్ సిజేఐ బీఆర్ గవాయ్ పై బూటు విసిరేయడం అత్యంత అమానవీయమైన చర్యగా ఉందని, దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల దాటిన ఇంకా మన దేశంలో అంటరానితనం వివిధ రూపాలలో కొనసాగుతూనే ఉందని, మన దేశ భవిష్యత్తు ఎటువైపు ప్రయాణిస్తుందని, రాజ్యాంగంపై గౌరవం లేని వారు దేశభక్తులు కాదు దేశద్రోహులుగా గుర్తించాలి, మన దేశానికి భారత రాజ్యాంగమే దిశా నిర్దేశం, దిక్సూచి, రాజ్యాంగాన్ని గౌరవించని వారు న్యాయస్థానంలో పనిచేయుటకు, నిలుచుటకు అనర్హులు, మనుధర్మం వికృత రూపాలు బడుగు బలహీన వర్గాలపై శాపంగా మారుతున్నాయి, సాంకేతికంగా మన దేశం ప్రపంచ స్థాయిలో ప్రథమంగా నిలిచిన మనుషుల్లో అసమానతలు, అంటరానితనం, కుల విద్వేషాలు, అవమానకర ఆలోచనలు తొలగిపోవడం లేదు ఇది యావత్ భారతదేశం తలదించుకునేలా ఉందని, ఇది ప్రతి పౌరుడికి బాధాకరమైన విషయమని, మన దేశ ఎటువైపు పని ఇస్తుందని, అంటరానితనం రూపుమాపడానికి మన భారత ప్రభుత్వం ఇలాంటి దేశ విద్రోహకరమైన ఆలోచనల వ్యక్తులను కఠినంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టపరంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలు పునరావడం కాకుండా చట్టం పటిష్టంగా పనిచేయాలని, దీనికి మన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని, దేశ అత్యున్నత న్యాయస్థానంలోనే లాయర్లకు రక్షణ, గౌరవం లేనిది ఒక సాధారణ పౌరునికి గౌరప్రభుత్వంవం, రక్షణ ఎలా ఉంటుందని, మన భారత ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామ బ్రహ్మం, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం ఎర్రగట్టు స్వామి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, ఓం బ్రహ్మం, బి రమాదేవి, డాక్టర్ కే వీరస్వామి, దొమ్మటి ప్రవీణ్, పిట్ట సాంబయ్య, సుభాన్,అప్పారావు, యాడాల రవీందర్,డాక్టర్ రాజ్ మహమ్మద్ లు పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది, కేంద్ర స్పందించకపోతే దశలవారీగా పోరాటాలు చేస్తామని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# ఎన్నికల వ్యయ పరిమితి వెల్లడి



**సత్తుపల్లి/ అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త)::** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితిని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. జడ్పిటిసి స్థానానికి పోటీ చేసే అభ్యర్థికి రూ .4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థికి రూ. 1.50 లక్షల వ్యయ పరిమితి ఉంటుంది. అభ్యర్థి పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ఖర్చు కూడా అభ్యర్థి ఖాతాలోనే జమవుతుంది. పార్టీ తరపున పోటీ చేసే వారందరి కోసం సాధారణ ప్రచారానికి చేసే ఖర్చులను మాత్రం అభ్యర్థుల ఖాతాల్లో చూపించాల్సిన అవసరం లేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేలు అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థికి రూ. 2.50 లక్షలు, వార్డు సభ్యుడి అభ్యర్థికి రూ .50 వేలు, 5వేల కన్నా తక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ .1.50 లక్షలు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థికి రూ. 30వేలు వెచ్చించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల పదవులకు పోటీ చేసిన అభ్యర్థులు ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి 45 రోజుల లోపే తమ ఎన్నికల వ్యయ నివేదికలను సంబంధిత అధికారికి సమర్పించాలి. జడ్పిటిసి అభ్యర్థులు జడ్పీ సీఈఓ కి, వార్డులు, సర్పంచులు, ఎంపీటీసీ అభ్యర్థులు ఎంపీడీవోకి అందజేయాల్సి ఉంటుంది.

# తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ తిరిగి అధికారం లోకి రావడం ఖాయం..

## -ఎంపీ వద్దిరాజు..






**ఖమ్మంబ్యూరో/అక్టోబర్ 8(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ తిరిగి అధికారం లోకి రావడం ఖాయమనిఎంపీ వద్దిరాజు అన్నారు.బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహాక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక,మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా,ప్రతిపక్ష నాయకులు,పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు.ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని,ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని,మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని,ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం,సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని,2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని,ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి,బానోతు చంద్రావతి,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి, పగడాల నాగరాజు,తిరుమలరావు,బెల్లం వేణుగోపాల్,బానోతు మంజుల,కట్టా అజయ్ కుమార్, గిరిబాబు,కట్టా కృష్ణార్జునరావు తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ,వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి

**రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రావాలి**

**పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి**

**పత్తి అమ్ముకొనుటకు రైతు స్లాట్ బుకింగ్ తప్పకుండా చేసుకోవాలి**

**పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన**

**:అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**భూపాలపల్లి, /అక్టోబర్ /8జర్నలిస్టు వార్త**

పత్తి పంటను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.బుధవారంఅదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా మార్కెటింగ్, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, తూనికలు కొలతలు అధికారులతో పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025%-%26లో జిల్లాలో 98,260 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, 11,79,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ మాసం తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధికంగా పంట రాక ఉంటుందని వివరించారు.

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్‌లో రేటు పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు భూపాలపల్లి, కాటారం మరియు చిట్యాల మార్కెట్ పరిధిలో మొత్తం 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పత్తి తేమ శాతం 8శాంతం ఉన్నప్పుడు కనీస మద్దతు ధర రూ. 8,110/గా ఉన్నదని చెప్పారు. రైతులు తమ పత్తిని మధ్యవర్తులు లేదా దళారులకు అమ్మకుండా, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికినప్పుడు సీసీఐ కేంద్రాలలో అమ్మాలని సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో నీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని, దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రైతులకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.


రైతులు పత్తి పంటను జిన్నింగ్ మిల్లు లేదా పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే ముందు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు."స్లాట్ బుకింగ్ చేయని రైతుల పత్తిని కొనుగోలు కేంద్రంలో స్వీకరించరని స్పష్టం చేశారు.ఈ చర్య రైతుల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండటానికి, జిన్నింగ్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ప్రతిరోజు పరిమిత సంఖ్యలో పత్తి లాట్లు స్వీకరించేందుకు ఉద్దేశించిందని తెలిపారు.

రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి అమ్మవద్దని, ప్రైవేట్ వ్యాపారులు లేదా మధ్యవర్తుల వాగ్దానాలకు లోనుకాకూడదని స్పష్టంచేశారు. పత్తి పంట తేమ శాతం పై కరపత్రాలు, అవగాహన ప్రచారం విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు.

రైతులు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా రిజిస్టర్ అయి, స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చుర్, జిల్లా అగ్నిపక అధికారి వి సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, జిల్లా తూనికలు కొలతల అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు యజమానులు, మార్కెట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థికి ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హులు...!

**సత్తుపల్లి/అక్టోబర్8(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలవాలని ఆశించే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధన వెంటాడుతోంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 అనుసరించి జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డు స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులు ముగ్గురు పిల్లలు కలిగి ఉంటే పోటీకి అనర్హుడు ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్లో ఇటీవల తొలగించిన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కొనసాగుతూనే ఉంది స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి 21 సంవత్సరాలు వయసు ఉండాలి. నిబంధన వివరాలు 31- 5 -1995 కంటే ముందు ముగ్గురు పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. ఈ తేదీ నాటికి ఇద్దరు పిల్లలు ఉండి తర్వాత మరో సంతానం కలిగితే పోటీకి అనర్హులు.01-06-1995 తర్వాత ముగ్గురు పిల్లలు కలిగిన వారు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. ఇద్దరు పిల్లలు ఉన్న వారి పోటికి అర్హులు. 31- 5 -1995 కు ముందు ఒక సంతానం కలిగిన తర్వాత కాన్పులో కవల పిల్లలు జన్మిస్తే పోటీకి అర్హులు. ఇదే తేదీకి ముందు కవలలు జన్మించి తర్వాత కాన్పులో ఒకరు జన్మించిన అనర్హులు. 01-06- 1995 తర్వాత మొదటి కాన్పు లో ఒకరు, రెండో కాన్పులు కవలలు జన్మిస్తే పోటీకి అర్హులే. 01-06-1995 తర్వాత ఒకే కాన్పులు ముగ్గురు పిల్లలు జన్మించిన పోటీకి ఇబ్బందులు ఉండవు. ఒక వ్యక్తి తన మొదటి భార్య ద్వారా ఇద్దరు భార్య మరణించిన తర్వాత రెండో భార్య ద్వారా మరో సంతానం పొందినట్లయితే పోటీకి అనర్హులు. ఒకరు లేదా ఇద్దరు పిల్లలకు తల్లి అయిన మహిళ మాత్రం పోటీకి అర్హురాలు.ముగ్గురు పిల్లల కలిగి ఉన్న నామ పత్రం పరిశీలనకు ముందే వారిలో ఒకరు చనిపోతే జీవించి ఉన్న పిల్లల లెక్కను పరిగణలోకి తీసుకుంటారు.నామినేషన్ పరిశీలన రోజున ఇద్దరు పిల్లలు కలిగి మళ్లీ గర్భం దాల్చితే







ఆ మహిళ ఎన్నికల్లో పోటీకి అర్హురాలే. జీవించి ఉన్న పిల్లల లెక్కను పరిగణలోకి తీసుకుంటారు. పిల్లలను ఇతరులకు దత్తత ఇచ్చినప్పటికీ పోటీ చేసే అభ్యర్థి సొంత పిల్లలని పరిగణిస్తారు అంటే పై నిబంధనల మేరకు నామ పత్రాలు పరిశీలిస్తారు. రేషన్ డీలర్లు ఎన్నికల్లో పోటీకి అర్హులు. అంగన్వాడి వర్కర్లకు పోటీ చేసే అవకాశం లేదు.మతిస్థిమితం లేని వ్యక్తి అని నిరూపణ అయితే అతని నామ పత్రం తిరస్కరిస్తారు. ఒక వ్యక్తి క్రిమినల్ కోర్టు ద్వారా దోషిగా నిర్ధారణ అయితే అతను ఆ రోజు నుంచి ఐదు సంవత్సరాలపాటు స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హుడు. పై కోర్టుకు అప్పిలు చేసుకున్న కింది కోర్టు తీర్పు పై స్టే ఇవ్వకుండా అతనికి బెయిల్ ఇచ్చిన పోటీకి అనర్హుడు. సింగరేణి, ఆర్టీసీ ఉద్యోగుల్లో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్, సెక్రటరీలు మినహా మిగతా ఉద్యోగులు పోటీ చేయొచ్చు.